


సాయంత్రం నాలుగు గంటలకు కిటికీ ముందు కూర్చొని బయటి ప్రపంచంలో లీనమైపోవడం– భానుమతికి అలవాటైపోయింది. అలా సరిపడని రోజు ఆమెకు శాంతి వుండదు. మరో విధంగా చెప్పాలంటే ఆ క్షణాలే ఆమెను బ్రతికిస్తున్నాయి.

చల్లని సంధ్యారాగంలో- దూసుకపోతున్న కార్లు.... నవ్వుల పువ్వులు వెదజల్లుతున్న జంటలు.... రంగు రంగుల అలంకరణలు... ఆకర్షణలు .... జీవితానికి క్రొత్త అందాలను పులుముకుంటూ విహరిస్తున్న లోకం !!!

'సస్పెన్స్ పిక్చర్' చూస్తున్న ప్రేక్షకురాలిలా ఉలిక్కిపడింది భానుమతి. ఊహించని దృశ్యం !!.... కండ్లు నులుపుకుంటూ మరోసారి చూసింది.

ఆశ్చర్యం ! అనుమానం !! ఆనందం !!! అర్ధరాత్రి.... కైపులో.... కంపులో.... తూలుకుంటూ.... తిట్టుకుంటూ.... వచ్చే భర్త- ప్రకాశ్.... నాయుడు గంటలకే !!!

భానుమతి నెమ్మదిగా వెళ్ళి తలుపు తెరిచింది.

"భానూ...."

భానుమతి కనుబొమలు ముడివడ్డాయి. నమ్మలేని నిజం.... ఊహించని మార్పు....

"నేనంటే నీకు అసహ్యం కదూ?" భర్తస్వరంలో సంవత్సరం నుండి వింటున్న కర్కశత్వం స్థానే మృదుత్వం !! ఆమె తెప్పరిల్లుకోటానికి నిమిషం పైగా పట్టింది మనసు ఆనందంతో మూగబోయింది. నోటమాటలు కరువయ్యాయి. 'కాదన్నట్లు' తల అడ్డంగా ఆడించింది.

ప్రకాశ్ చేతిలో పదిరూపాయల కాగితాలు రెప రెపలాడాయి.

భానుమతి కండ్లు మెరిశాయి. పెదాలు వణికాయి. కన్నుల్లోంచి ఆనంద బాష్పాలు రాలి శబ్దం చేశాయి. "మీరు.... మీరు....

"అవును భానూ.... మారిపోయాను." తలొంచుకొని స్పష్టంగా అన్నాడు ప్రకాశ్.

భానుమతి హృదయం పులకించింది. కొన్ని క్షణాలు తన్మయత్వంలో మునిగి తిన్న తాను నిలద్రొక్కుకుంటూ "నాకు తెలుసు.... మీరు మంచివారు మబ్బు తునకలు నిండు చంద్రుని ఎంతకని దాచి పెట్టాయి యీ నాటి కయినా నావారైనందుకు...."

"నీవెప్పుడూ నా దానవే భానూ కాని 'భారతి' స్మృతిలో వ్యక్తిత్వాన్ని కోల్పోయాను. ఎంతగ చెడిపోవాలో అంతగా చెడిపోయాను. నా ప్రేమ నందుకున్న భారతి- 'నేనే నీ సర్వస్వ'మన్న భారతి అదే సాయంత్రం మరొకనితో అదే ప్రమాణం చేసిందంటే .... ప్చ్ .... నువ్వే చెప్పు, భానూ.... ఎవరు మాత్రం పిచ్చివాళ్ళు కాకుండా వుంటారు?"

"ప్చ్ పోనీండి"

ప్రకాశ్ భానుమతిని ఓ నిముషం పైకీ, క్రిందకూ చూశాడు.

"ఏమిటలా చూస్తున్నారు?" భానుమతి రెప్పలు వాల్చుకుంటూ అంది.

"మైకంలో నీ సౌందర్యాన్ని నిర్లక్ష్యం చేశాను భానూ...." ప్రకాశ్ తన్మయత్వంతో, మార్దవ్యంగా అంటుంటే భానుమతి ఉంచుకుపోయింది.

ఇంకెప్పుడూ త్రాగకండి" భర్త దగ్గరగా వచ్చి, తలలో వేళ్ళు గ్రుచ్చి అంది భానుమతి.

ప్రమాణం చేస్తాను"

"ఐదు గంటలకయినా యింటికిరండి."

"కండ్లు తెరచి గోతిలో పడ్డానా డియర్?"

"పాడైన కొంపలకు పోరు కదూ?"

"ఛీ... ఛీ...." సిగ్గిలిపోతూ అన్నాడు ప్రకాశ్.

భానుమతి తృప్తిగా నిట్టూర్పుతూ నెమ్మదిగా అంది."

"నా కలలు నిజమయ్యాయి."—అని

"ఏం కలలు?"

"రాత్రికి చెప్తాను."

"ఉహుఁ! యిప్పుడే...."

భానుమతి పొంగుతున్న నవ్వును దాచుకుంటూ "రండి. స్నానం చేద్దురుగాని, నీళ్ళు చల్లారిపోతాయి." అంది

"ఫర్వాలేదులే."

"నిన్న మీరేం చేశారో తెలుసా? ముందుగా నీళ్ళు పెట్టినందుకు చల్లారిపోయాయని...." భానుమతి కంఠం బొంగురుపోయింది, కన్నీరు బతికింది.

"సో- సారీ, భానూ.... అదో పీడ కలగా భావించు."

"మన పెండ్లయి సంవత్సరమయింది. యీ కాలంలో ఒక్కసారైనా మృదువుగా పిలుస్తారేమోనని, ఒక్క నిముషాన్నయినా తన్మయత్వానికి అంకితం చేస్తారేమోనని, ఒక్క చూపయినా అనురాగానికి ఆయువు పట్టు చేసారేమోనని, నేనెంతగా నిరీక్షించానో మీకే తెలుసు? సంసారాన్ని- ఆనందానికీ ఆహ్లాదానికీ, 'అనుగుణంగా మార్చుకోవాలని కలలు కన్నాను



## చందురుని వించుం....

"చూడు సుశీ! ఆ చంద్రుడెంత అందంగా వున్నాడో!" తన్మయత్వంలో తేలియాడుతూ అన్నాడు యువకుడు. సదరు యువకుని ప్రియురాలు కోపంగా చూచి అతనికి దూరంగా జరిగి "అయితే నేను అందంగా లేనం టారు. అంతేగా! మీ అభిప్రాయం!" చిటపటలాడింది.

— సారెం మెస్మేన్ (విశాఖ)

చీకటిలో చుక్కలు కన్పించక వగలు వాటికోసం వెతికిన అనుభవం లోకి రాని అనురాగాన్ని ఆనందమయ వాంఛలన్నీ వూహల్లో ఆస్వాదించాను. వాటితో తృప్తి పడ్డాను. అవే కలలైతే ఎప్పుడో చెప్పేదాన్ని....

"ప్లీజ్ ... భానూ...." ఆగమన్నట్టు చూశాడు ప్రకాశ్.

"ఆగండి, నాలో పొంగుతున్న యీ సంతాపాన్ని నేనొక్కదాన్నే భరించలేను. ఎవరో ఒకమ్మాయి మోసం చేశారనినా పైకి వూరికే స్త్రీజాతినే స్వార్థజీవులుగా మోసగాళ్ళుగా భావించారు. ఇంత వరకు వులు ఒక వారు లోకాన్ని చూస్తున్నారు అందరూ ఒకే మూసలోని వారని ఎలా భావించారండీ." భానుమతి గద్గద్యంతో అంది.

బాధగా చూస్తూ భానుమతినోటిని కుడి చేత్తో మూశాడు ప్రకాశ్.

భానుమతి అలానే భర్తను కౌగలించుకొంటూ అనురాగం నిండిన చూపులు చూసింది.

ప్రకాశ్ ఆ చూపులకు చలించాడు. ఏదో ఆవిరి అణువుగా ప్రవహించింది.

భర్తలోని ఆవేశాన్ని ఆశని అకలింకొన్న భానుమతి నవ్వుతూ తప్పించుకొని కానేందుకు పరుగెత్తింది.

కుర్చీలోంచి క్రిందపడ్డ భానుమతి 'అబ్బా' అంటూ నొసలు తుడుచుకుంది.

రక్తం!

వులిక్కిపడింది.

స్వగతంలోంచి వాస్తవంలోకి వచ్చిన భానుమతి రక్తం తుడుచుకుంటూ బయటకు చూసింది.

వెక్కిరిస్తున్నట్లుగా లోకం!

పొర్లుకొస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ లోనికి పరుగెత్తింది భానుమతి. పాపం మరీచిక.